# మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి




రుణాలు అందజేస్తున్న అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్, బ్యాంకు అధికారులు

కొండపాక, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ బ్యాంకు ఖాతా కలిగి ఉండి బ్యాంకులు అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ జిల్లా ఆర్థిక విభాగం డిప్యూటీ డైరెక్టర్ రితీష్ పాటిల్ పేర్కొన్నారు. సోమవారం కొండపాకలో జిల్లా ఆర్థిక సేవా విభాగం యూనియన్ బ్యాంకు, లీడ్ బ్యాంకు మేనేజర్ హరిబాబు ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... బ్యాంక్ అకౌంట్ కలిగిన ప్రతి ఖాతాదారులు వారి ఖాతాను నడుపుకుంటూ బీమా ప్రీమియం చెల్లించుకుంటూ ప్రయోజనాన్ని పొందడానికి రీ కేవైసీ చేయాలని సూచించారు. బ్యాంకులు అందించే అన్ని రుణ సదుపాయాలను వినియోగించుకొని ఆర్థిక స్వావలంబన సాధించాలన్నారు. ఎలాంటి రుణాలు కావాలన్నా ప్రభుత్వ బ్యాంకుల నుంచే పొందాలని, ప్రైవేటు బ్యాంకుల వద్దకు వెళ్లి ఇబ్బందులు పడవద్దన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి జీవనజ్యోతి, సురక్ష బీమా యోజన లో బీమా చేసుకోవాలన్నారు. గ్రామపంచాయతీ సిబ్బందికి ఉచిత బీమా సౌకర్యం ఉందని తెలిపారు. కార్యక్రమంలో బ్యాంకు అధికారులు కామేశ్వర్ రావు, చేతన్ గోర్కీ, శ్రీహరి, వీర రాఘవ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులతో జాగ్రత్త

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమా అగ్రవాల్ వైద్య సిబ్బందికి సూచించారు. కొండపాక పీహెచ్‌సీని సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీలోని రిజిస్టర్లను ల్యాబ్, ఫార్మసీలను పరిశీలించారు ఆస్పత్రిలో ఉన్న రోగులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె పలు సూచనలు చేశారు.